నవరత్నాలతో నవశకం ప్రారంభం

- మంత్రి జోగి రమేష్
- రాయవరంలో గడప గడపకు మన ప్రభుత్వం


ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న మంత్రి జోగి రమేష్


బ్రోచర్ అందజేసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే సింహాద్రి

గూడూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అమలు చేస్తున్న నవరత్నాలు సంక్షేమ పథకాలతో దేశ చరిత్రలో నవశకానికి నాంది పలికారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. గూడూరు మండలం రాయవరం గ్రామంలో మంగళవారం రెండో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధిని వివరిస్తూ ప్రచురించిన బ్రోచర్లను ప్రజలకు అందజేశారు. స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయనన్ని సంక్షేమ పథకాలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మన రాష్ట్రంలో అమలు చేస్తున్నారని చెప్పారు.

విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి మన బడి నాడు నేడు ద్వారా పాఠశాల విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చారన్నారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తున్నారని చెప్పారు. జగనన్న విద్యా కానుక, అమ్మ ఒడి, గోరుముద్ద వంటి పథకాల ద్వారా చిన్నారులు పేదరికం సమస్య లేకుండా ఉన్నత విద్యను అభ్యసించేలా పునాదులు వేస్తున్నారని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. వైద్య, వ్యవసాయ తదితర అన్ని రంగాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.

దూరదృష్టితో రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నిండు మనస్సుతో ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సంగా మధుసూదనరావు, జెడ్పీటీసీ వేముల సురేష్ రంగబాబు, సర్పంచ్ నందం మల్లేశ్వరి, కారుమంచి కామేశ్వరరావు, పెదబాబు, రవికుమార్, తలుపుల కృష్ణ, రత్నారావు, ఎంపీడీఓ సుబ్బారావు, తహసీల్దార్ విజయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న వెంటే జనం: సింహాద్రి

పోచిగానిలంక(మోపిదేవి): ఓట్లు వేసే ప్రజలంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉన్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. నాగాయితిప్ప శివారు పోచిగానిలంకలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే రమేష్ బాబు 325 గృహాలను సందర్శించి మాట్లాడారు. గ్రామాల్లో ప్రభుత్వానికి అంతా సానుకూలంగా ఉందని, ప్రజలు, రైతులు, డ్వాక్రా మహిళలు జగనన్న ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్నారని తెలిపారు. సర్పంచ్ గరికిపాటి వెంకటేశ్వరరావు (బుల్లి), పీఏసీఎస్ చైర్‌పర్సన్ గరికిపాటి గోవింద రాజులు, పాలకేంద్రం అధ్యక్షుడు పుప్పాల సతీష్ బాబు, పీఏసీఎస్ చైర్‌పర్సన్లు, పలు శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెరుగైన మౌలిక వసతులు..

మచిలీపట్నంటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేదలు నివశించే పలు కాలనీల్లో మౌలిక వసతులు మెరుగు పడుతున్నాయని వైఎస్సార్ సీపీ నాయకుడు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం పదో డివిజన్‌లో జరిగింది. కార్పొరేటర్ షేక్ ముంతాజ్‌బేగం, వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జి షేక్ బాషాతో కలిసి ఆయన గడప గడపకు వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. పేర్ని కిట్టు మాట్లాడుతూ నవరత్న పథకాలతో పేదల కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మాచవరపు రాంప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు పురంశెట్టి శ్రీనివాసరావు, సుంకర రాఘవరావు, హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీలు

కోడూరు: మందపాకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌ఓ గీతాభాయ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి ఆవరణను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆస్పత్రిలోని గర్భిణులు, బాలింతల వివరాలకు సంబంధించిన రికార్డును పరిశీలించారు. గర్భిణులకు పౌష్టికాహారం అందేలా చూడాలని డీఎంహెచ్‌ఓ ఆదేశించారు. హైరిస్క్ ప్రెగ్నెన్సీకి సంబంధించిన కేసుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేస్తూ వారికి మెరుగైన వైద్యం కోసం మచిలీపట్నం ఆస్పత్రికి పంపించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలను కూడా వైద్యులు పరిశీలించాలన్నారు. చిన్నారులకు టీకాలు తప్పనిసరిగా వేయాలని, ఆస్పత్రిలో ర్యాబిస్, యాంటీస్నేక్ వీనం వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వైద్యాధికారి నౌషిన్, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

15 కుటుంబాలు స్వధర్మాచారం స్వీకరణ

ఎదురుమొండి(నాగాయలంక): సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం హిందూ ధర్మ రక్షణ వేదిక పర్యవేక్షణలో సామూహిక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలోని 15 కుటుంబాలు స్వధర్మాచారం స్వీకరించారు. వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు రంగనాథ్ ప్రసాద్, కృష్ణా జిల్లా కన్వీనర్ రాంజీ, ధర్మ ప్రచార ప్రతినిధి ఆళ్ల జయశంకర్, ఆర్ఎస్ఎస్ జిల్లా నాయకులు కోలా శ్రీమన్నారాయణ, శిర్విశెట్టి సుబ్బారావు, టీటీడీ ధర్మాచార్యులు రేమాల శ్రీనివాసరావు, నాయుడు అంకరాజు, ఆలయ కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

నేడు పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ మేళాలు

మచిలీపట్నంటౌన్: మచిలీపట్నం డివిజన్‌లోని పోస్టాఫీసులలో బుధవారం లైఫ్ ఇన్సూరెన్స్ మేళాలు నిర్వహిస్తామని డివిజన్ సూపరింటెండెంట్ యు. యలమందయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నో ప్రయోజనాలు ఉన్న ఈ లైఫ్ ఇన్సూరెన్స్ చేసి ప్రజలు లబ్ధి పొందాలని ఆయన కోరారు. 19 నుంచి 55 సంవత్సరాల వయస్సు మధ్య ఉన్న వారు ఈ ఇన్సూరెన్స్‌కు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు సమీపంలోని పోస్టాఫీసులను సంప్రదించాలన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణోత్సవం

చల్లపల్లి: మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి వార్షిక కల్యాణోత్సవం ఆలయంలో మంగళవారం వైభవంగా జరిగింది. మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వేద పండితులచే వీరబ్రహ్మేంద్ర స్వామికి, గోవిందమాంబకు కళ్యాణం జరిపించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడవకొల్లు నరసింహారావు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన చేశారు.

పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు సీతారామాంజనేయులు మృతి

మోపిదేవి: కోసూరువారిపాలెంకు చెందిన పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు రేపల్లె సీతారామాంజనేయులు (58) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందాడు. ఆయనకు గుండెపోటు రావడంతో విజయవాడ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పలువురు ప్రజాప్రతినిధులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

కుష్ఠు వ్యాధిపై అవగాహన

బంటుమిల్లి: గ్రామస్తుల సహకారంతో కుష్ఠు వ్యాధి నియంత్రణ సాధ్యమని పెదతుమ్మిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) వైద్యాధికారి సువర్చల అన్నారు. మంగళవారం ములపర్రు పంచాయతీ శివారు దళిత వాడలో కుష్ఠు నివారణ కార్యక్రమాల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. కుష్ఠు నివారణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పంచాయతీ ప్రత్యేక ఆహ్వానితులు బి. నాగరాజు, హెల్త్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

అనారోగ్యంతో అంగన్‌వాడీ టీచర్ మృతి

పెడన: చెన్నూరు గొల్లగూడెం అంగన్‌వాడీ టీచరు బి. ఇందిర (35) అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతిచెందింది. సోమవారం విధులకు హాజరై మంగళవారం గ్రామదర్శిని ఉందని సహచరులకు చెప్పి ఇంటికి వెళ్లిందని, సోమవారం రాత్రి ఏడుగంటల ప్రాంతంలో చనిపోయిందని సహచరులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె మృతికి చెన్నూరు మెయిన్‌లోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సంతాపం తెలిపారు.

అర్హులందరికీ పథకాలు అందాలి

జిల్లా అటవీ అధికారి రాజశేఖరరావు

కోడూరు: అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందని జిల్లా అటవీ అధికారి కె.రాజశేఖరరావు అన్నారు. మంగళవారం పిట్టల్లంక గ్రామంలో గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని రాజశేఖరరావు ఆదేశించారు. సిబ్బంది కార్యాలయం వదిలి బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా మూమెంట్ రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని సిబ్బంది పరిశీలించాలన్నారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, జెడ్పీ పాఠశాల, ఆరోగ్య ఉపకేంద్రం, జగనన్న లేఅవుట్లను పరిశీలించారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ నాగరేవతి, ఈఓ యలవర్తి సుబ్రహ్మణ్యం, ఎంఈఓ టీవీఎం రామదాసు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పాలకవర్గం ప్రమాణ స్వీకారం

నాగాయలంక/కోడూరు/అవనిగడ్డ: దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం బుధవారం జరుగుతుంది. నాగాయలంక మార్కెట్‌యార్డులో సాయంత్రం 4 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు తదితరులు పాల్గొంటారు.

పార్టీలకు అతీతంగా పట్టణాభివృద్ధి

- ప్రాధాన్యతా క్రమంలో పనులు
- మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చైర్‌పర్సన్ జ్యోత్స్న రాణి


మాట్లాడుతున్న చైర్‌పర్సన్ జ్యోత్స్నరాణి

పెడన: పార్టీలకు అతీతంగా పెడన పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ బళ్ల జ్యోత్స్నరాణి అన్నారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మంగళవారం మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్‌హాల్‌లో చైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగింది. చైర్‌పర్సన్ మాట్లాడుతూ మంత్రి జోగి రమేష్ పిలుపు మేరకు కౌన్సిలర్లు, కో- ఆప్షన్ సభ్యులు వలంటీర్లు, గృహ సారథులు కలిసి పింఛన్లు పంపిణీ చేయాలని చెప్పారు. 2వ వార్డులో ఫిబ్రవరి మూడో తేదీ నుంచి అలుగు సేవా సంబరాలు మూడు రోజులుంటాయని, సంబరాలను పురస్కరించుకుని పారిశుద్ధ్య పనుల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. 12వ వార్డు కౌన్సిలర్ మట్టా పావని లేవనెత్తిన అంశంపై చైర్‌పర్సన్ రాణి మాట్లాడుతూ అభివృద్ధి పట్టణమంతా జరుగుతోందని, ప్రాధాన్యతా క్రమంలో నిధుల లభ్యతను బట్టి అభివృద్ధి జరుగుతోందని వివరించారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కటకం ప్రసాద్ మాట్లాడుతూ పార్టీల కతీతంగా అన్నివార్డులను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. తప్పకుండా అన్ని వార్డులలో సమస్యలు పరిష్కరిస్తామని, ఓర్పు తో ఉండాలన్నారు. 21వ వార్డు కౌన్సిలర్ పిచ్చుక సతీష్‌బాబు మాట్లాడుతూ బీజేకేజెడ్పీ హెచ్ఎస్‌లో మూడో తరగతి నుంచి విద్యార్థులున్నారని, చిన్నారులు రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాలకు గురువుతున్నారన్నారు. తక్షణం అక్కడ స్పీడ్‌బ్రేకర్లు వేయాలని కోరారు. పైడమ్మ కాలనీలో విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు అంచనాలు రూపొందించి వేసేలా చూడాలని మంత్రి జోగి రమేష్ ఆదేశించారని, ఎప్పటికి వేస్తారని అధికారులను ప్రశ్నించారు. విద్యుత్ శాఖ వారికి పంపించామని, అక్కడి నుంచి ఆమోదం రాగానే నిధులు చెల్లింపులు అయ్యేలా చూస్తామని కమిషనర్ అంజయ్య తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్లు ఎండీ ఖాజా, బైలపాటి జ్యోతి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సేవలు మరింత చేరువ చేయండి


పాఠశాల వివరాలు నమోదు చేసుకుంటున్న శ్రీనివాస్

కోనేరుసెంటర్: సచివాలయం సేవలు ప్రజలకు మరింత చేరువ అయ్యేలా సిబ్బంది పనిచేయాలని ఆర్‌అండ్‌బీ ఈఈ ఎ. శ్రీనివాస్ అన్నారు. గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా తాళ్లపాలెం గ్రామంలో మంగళవారం ఆయన పర్యటించారు. తొలుత గ్రామంలోని పాఠశాలలను పరిశీలించారు. అక్కడి వసతులపై ఆరా తీశారు. బోధన సిబ్బంది పనితీరు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరుపట్టీని పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలుపై ఆరా తీశారు. అనంతరం పీహెచ్‌సీని సందర్శించి వైద్య సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది సకాలంలో క్లినిక్‌లకు వస్తున్నదీ లేనిదీ ఆరా తీశారు. అనంతరం సచివాలయాన్ని సందర్శించారు. సిబ్బంది పనితీరును పరిశీలించారు. ప్రభుత్వపరమైన సేవలు ఏ విధంగా అందుతున్నదీ గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని గ్రామస్తులకు తెలిపారు.

కమ్మనమోలులో..

కమ్మనమోలు(నాగాయలంక): గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా మంగళవారం కృష్ణా డీఆర్‌డీఏ పీడీ పీఎస్ఆర్ ప్రసాద్ మండలంలోని కమ్మనమోలు గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన ఆయన ఏఎన్ఎంల పనితీరుపై ఆరా తీసి పలు సూచనలు చేశారు. సచివాలయంలో రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో వాటర్‌ప్లాంట్, మరుగుదొడ్లను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్న భోజనం, పోషకాహార పంపిణీని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగనన్న లేఅవుట్లను సందర్శించి సూచనలు చేశారు. సంబంధిత తనిఖీ నివేదికలు కలెక్టర్‌కు సమర్పిస్తామని తెలిపారు. సర్పంచ్ సనకా మురళీకృష్ణ సచివాలయ, హౌసింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

భావదేవరపల్లిలో..

మండలంలోని భావదేవరపల్లిలో గ్రామదర్శిని ఇన్‌స్పెక్టర్ ఎల్. ఆనందరావు (ఈఈ, ఏపీఈడబ్ల్యూఐడీసీ) పర్యటించారు. మన బడి నాడు-నేడు అభివృద్ధి పనులు పరిశీలించారు. సర్పంచ్ మండలి ఉదయభాస్కర్ పాల్గొన్నారు.

- **చల్లపల్లి:** గ్రామ దర్శిని కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులు పాగోలు, పురిటిగడ్డలను సందర్శించారు. మంగళవారం జిల్లా విద్యా శాఖ అధికారి తాహె రా సుల్తానా పురిటిగడ్డలో గ్రామ సచివాలయం,ఎంపీపీ స్కూళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఎం .సునీత పాగోలులో గ్రామ సచివాలయం, ఎంపీపీ స్కూళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు.
- **మెరకనపల్లి(మోపిదేవి):** మెరకనపల్లి, వెంకటాపురం గ్రామాల్లో మంగళవారం గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించా రు. మెరకనపల్లిలో ప్రభుత్వ పాఠశాలను డీఎల్‌పీఓ జ్యోతిర్మయి సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రం, సబ్‌సెంటర్, జగనన్న లే అవుట్ల ను సందర్శించారు. గ్రామ కార్యదర్శులు రామకోటేశ్వరావు, పేర్ని మాధవేంద్రరావు, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు

రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రష్మీ శర్మ


అధికారులతో మాట్లాడుతున్న రష్మీ శర్మ

కోనేరుసెంటర్: గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రష్మీ శర్మ అన్నారు. జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయాల పనితీరును అధ్యయనం చేసేందుకు ఆమె మంగళవారం మచిలీపట్నం విచ్చేశారు. మండల పరిషత్ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. ఆమెకు జాయింట్ కలెక్టర్ అపరాజితసింగ్, డీఆర్వో వెంకటేశ్వర్లు, డ్వామా పీడీ జీవీ సూర్యనారాయణ స్వాగతం పలికారు. అనంతరం ఆమె ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామ, వార్డు సచివాలయాల పనితీరుపై అధికారుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయ వ్యవస్థ మరింత మెరుగుపడేందుకు తీసుకోవాల్సిన చర్యలు, సూచనలు, సలహాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు తెలిపిన అభిప్రాయాలపై నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో డీపీఓ నాగేశ్వర నాయక్, జెడ్పీ సీఈఓ జి. శ్రీనివాసరావు, సాంఘిక సంక్షేమ శాఖాధికారి సరస్వతి, వ్యవసాయ శాఖ డీడీ మణిధర్, ఎంఈఓ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాల ఆరోగ్యంపై ప్రభుత్వం శ్రద్ధ

ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు



చల్లపల్లి: రాష్ట్ర ప్రభుత్వం మూగ జీవాల ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి మండలాలకు కేటాయించిన డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ వాహనానికి మంగళవారం స్థానిక ప్రధాన కూడలిలో ప్రత్యేక పూజలు, గోపూజ చేసి, జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పుట్టిన బిడ్డ నుంచి పండు ముదుసలి వరకు వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు, పశువుల కోసం కూడా సంచార వైద్యశాల లాంటి అంబులెన్స్ వాహనం ఏర్పాటు చేసిందని వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడవకొల్లు నరసింహారావు, చల్లపల్లి సబ్ డివిజన్ పశు సంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నల్లూరి వెంకట భార్గవ, సర్పంచ్ వల్లూరు ఉమా, ఎంపీటీసీ మోపిదేవి ద్వారకానాథ్, పీఏసీఎస్ చైర్మన్ పాగోలు ఫణి, ఏపీ అగ్రో ఇండస్ట్రీస్ స్టేట్ డైరెక్టర్ మేరుగు ఝాన్సీలక్ష్మి పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ స్కూల్‌లో వసతుల కల్పనకు చర్యలు

అవనిగడ్డ: పులిగడ్డ గురుకుల పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాలు పూర్తి చేసేందుకు, సరిపడినన్ని మరుగుదొడ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని గ్రామ దర్శిని ప్రత్యేకాధికారి, డీఎంహెచ్‌ఓ జి. గీతాభాయి అన్నారు. పులిగడ్డలో మంగళవారం గ్రామదర్శిని జరిగింది. పులిగడ్డ రెసిడెన్సియల్ స్కూల్‌ను సందర్శించిన ఆమెకు ప్రిన్సిపాల్ ఎస్ టీపీ కుమార్ పలు సమస్యలు విన్నవించారు. విద్యార్థుల వసతి గదుల నిర్మాణం మధ్యలోనే ఆగిపోయాయని చెప్పారు. మరుగుదొడ్లను పరిశీలించిన ఆమె సరిపడా లేని విషయాన్ని గ్రహించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం, యూపీ స్కూల్, సచివాలయం, ఆరోగ్య ఉప కేంద్రం, జగనన్న కాలనీలను ఆమె సందర్శించారు. సచివాలయ రికార్డులను పరిశీలించారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ అతావుల్లా, ఎంఈఓ ఎస్. శివశంకరరావు, డాక్టర్ నాగార్జున పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

చిలుకూరి రవి మణిగోపాల్ S/o సుధాకర్ అను నేను నా పేరున వున్న పాస్‌పోర్ట్ నెం. N2895069 ను తీసుకుని ది. 4-12-2022 న జిరాక్స్ నిమిత్తం ఇంటి నుండి కృత్తివెన్ను సెంటర్‌కు వెళ్ళుచుండగా పోయినది. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్సుకు తెలియజేయగలరు.
చిలుకూరి రవి మణిగోపాల్
కృత్తివెన్ను, సెల్ : 98858 62789

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి

వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కన్వీనర్ ఫరీద్


కోన గ్రామంలో కన్వీనర్లు, గృహ సారథులతో శొంఠి ఫరీద్

కోనేరుసెంటర్: అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయటమే మనందరి కర్తవ్యమని వైఎస్సార్ సీపీ బందరు నియోజకవర్గ కన్వీనర్ శొంఠి ఫరీద్ అన్నారు. మండలంలోని ఎస్ గొల్లపాలెం, కోన గ్రామాల్లో మంగళవారం గ్రామ కన్వీనర్లు, గృహ సారథుల ఎన్నిక నిర్వహించారు. ఫరీద్ మాట్లాడుతూ బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరు ప్రభుత్వం అమలు చేసే పథకాలు ప్రతి పేద కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కోనలో ముగ్గురు కన్వీనర్లు, ఎస్ గొల్లపాలెంలో ఆరుగురు కన్వీనర్లు, పెదయాదరలో ఐదుగురు కన్వీనర్లు, వాడపాలెంలో నలుగురు కన్వీనర్లను, గృహ సారథులను ఎన్నుకున్నారు. కార్యక్రమాల్లో కోన సర్పంచ్ పెరుమాళ్ల నాగేశ్వరమ్మ, వాడపాలెం సర్పంచ్ రాజా, ఎస్ గొల్లపాలెం సర్పంచ్ బండి దేవానందం, నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

చల్లపల్లి: ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ సీహెచ్ చినబాబు అన్నారు. మంగళవారం స్థానిక ఎస్ఆర్‌వైఎస్‌పీ జూనియర్ కళాశాల వద్ద ద్విచక్ర వాహనదారులకు అవగాహన కార్యక్రమం, వాహన తనిఖీ నిర్వహించారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, మైనర్లకు బైకులు ఇవ్వవద్దని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా తప్పదని హెచ్చరించారు.

వీఆర్వో కుటుంబానికి సాయం

నాగాయితిప్ప(మోపిదేవి): నాగాయితిప్పకు చెందిన మేరుగు మోహనరావు ఆదివారం రాత్రి మృతిచెందాడు. తహసీల్దార్ కె. నవీన్ కుమార్ మృతుని భార్య నాగమణికి మట్టి ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం తరపున రూ. 25 వేలు మంగళవారం అందజేశారు. వీఆర్వోలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరం

ఘంటసాల(అవనిగడ్డ): పెంపుడు జంతువుల నుంచి వచ్చే జూనోసిస్ వ్యాధు లపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గన్నవరం ఎన్‌టీఆర్ వెటర్నరీ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్. జైబాల్ అన్నారు. ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో మంగళవారం పెంపుడు జంతువుల వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన సదస్సు, ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. 40 పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్, 200 జీవాలకు నట్టల నివారణ మందు వేశారు. కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీలత, ఘంటసాల పశువైద్యాధికారి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

భౌభౌలతో బెంబేలు

మూడు నెలల్లో 855 మందికి కుక్క కాట్లు


బందరు వీధిలో గుంపులుగా సంచరిస్తున్న వీధి కుక్కలు

మచిలీపట్నంటౌన్: నగరంలో వీధికుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. వీధుల్లో గుంపులుగుంపులుగా తిరుగుతూ వాహన చోదకులు, పాదచారులపై దాడి చేస్తున్నాయి. ప్రతి రోజూ 10మందికి పైగా కుక్కకాటుకు గురై జిల్లా సర్వజన ఆస్పత్రిలో వ్యాక్సిన్లు వేయించుకుంటున్నారు. కుక్కకాటు బాధితుల్లో చిన్నారులు, వృద్ధులు అధికంగా ఉంటున్నారు. గత మూడు నెలలుగా మచిలీపట్నం పరిసర ప్రాంతాలకు చెందిన 855 మంది కుక్క కాట్లకు గురయ్యారు. జిల్లా సర్వజన ఆసుపత్రిలో వీరంతా రేబిస్ వ్యాక్సిన్లు వేయించుకున్నారు. గత నవంబర్ నెలలో 256 మంది, డిసెంబర్ నెలలో 311 మంది, జనవరి నెలలో 288 మంది కుక్క కాటుకు గురయ్యారు. ఇంత జరుగుతున్నా నగర పాలక సంస్థ పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. శునకాల నియంత్రణకు పశువుల ఆస్పత్రి వద్ద శస్త్రచికిత్స కేంద్రాన్ని 2017 సెప్టెంబర్ 2వ తేదీన ఏర్పాటు చేశారు. ప్రారంభంలో కొన్నాళ్లు వీధి కుక్కలను పట్టుకొచ్చి ఇక్కడ శస్త్రచికిత్సలు చేసినా ఆ తర్వాత ఈ కేంద్రాన్ని మూసివేశారు. దీంతో వీటి సంతానోత్పత్తి అధికమైంది. అధికారులు స్పందించి వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని నగర వాసులు కోరుతున్నారు.